క్లుప్తంగా

అప్రమత్తంగా ఉండాలి

తొర్రూరు రూరల్: పశువుల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని జెడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండలంలోని నాంచారిమడూరులో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి తేజావత్ వెంకన్న, నాయకులు మూల ఉపాకర్‌రెడ్డి, వెంకటరమణ, సంపత్, ఉపేందర్, రైతులు పాల్గొన్నారు.

సైకిళ్ల పంపిణీ



కురవి: సీరోలు మండలం కాంపల్లిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం చీర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్‌గౌడ్, బత్తిని మధురవాణిలు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ కో–ఆర్డినేటర్లు ఆకుల ఉదయ్‌కుమార్‌గౌడ్, ఆకుల అశోక్‌గౌడ్, చీర్స్ రాజేష్, చీర్స్ నవీన్, పవన్‌కుమార్, పాస్టర్ తిమోతి, బ్రదర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

చెట్ల నరికివేత

నర్సింహులపేట: ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి తీసుకొని కొట్టాల్సిన చెట్లను అనుమతి లేకుండా నరికిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. ఎంపీడీఓ కార్యాలయం పక్కన సంతలో ఉన్నటు వంటి చెట్లను ఫారెస్ట్ లేదా ఉన్నతాధికారుల అనుమతితో నరకాల్సి ఉండగా గ్రామ పంచాయతీ వారు నరికివేశారని గ్రామస్తులు చెబుతున్నారు. నరకడంతో వచ్చిన డబ్బులను ఎస్టీఓలో జమచేయాల్సి ఉంటుందని ప్రచారం.. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డిని వివరణ కోరగా సంతలో ఉన్న చెట్లకు చెదలు పట్టిందని, దీంతో పాటుగా పురుగులు ఉండటంతో సంతలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. పురుగులు, ఆకులతో పక్కనే ఉన్న బాత్‌రూంలు నల్లబడి వేళ్లాడాయని ఇబ్బందిగా మారడంతో అందరి అభిప్రాయం మేరకు నరికివేశామన్నారు.

చెత్త తొలగించారు



సాక్షి స్పందన

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని రాజుతండాలో రోడ్డు ప్రక్కన పేరుకుపోయిన చెత్తను శుక్రవారం మున్సిపాలిటీ సిబ్బంది తొలగించారు. రాజుతండాతో రోడ్డు ప్రక్కన చెత్త పేరుకుపోయి స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై శుక్రవారం సాక్షి దినపత్రికలో కథనం వెలువడటంతో స్పందించిన మున్సిపాలిటి సిబ్బంది చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు.

విరాళం అందజేత

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతాద్రి శ్రీజగన్నాథ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో మిర్యాలగూడకు చెందిన శ్రీ శక్య సోనిమా సేవా సమితి బాధ్యులు, ఐఏఎస్ అధికారి డాక్టర్ శరత్, పార్వతీ దంపతులు, వారి అన్నదమ్ముల సహకారంతో రూ. 25వేల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. శ్రీవారి వార్షికోత్సవ వేడుకలు ఈనెల 21 నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు కోసం ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి చక్రధరాచార్యులుకు విరాళం చెక్కును సేవా సమితి బాధ్యులు అందజేశారు.

ఆర్థిక చేయూత



మహబూబాబాద్ రూరల్ : మండలంలోని పర్వతగిరికి చెందిన కోట వెంకటాద్రి మూడు నెలల క్రితం శనిగపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. గ్రామస్తులు స్పందించి అందరు కలిసి రూ.20,982 నగదును జమ చేసి శుక్రవారం అతడికి అందజేశారు. పురుషోత్తం, చల్ల వెంకన్న, రాజు, నగేష్, మహేష్, భాను, సాయి, నరేష్ ఉన్నారు.

ఉత్తమ సేవలకు సత్కారం



పెద్దవంగర: చిన్నారులు, గర్భిణులు, తల్లులకు అంగన్‌వాడీ కేంద్రంలో అంకితభావాలతో చేపట్టిన సేవలకుగాను సత్కారం పొందారు. మండలంలోని గంట్లకుంట అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న స్వరూపకు గౌరవం దక్కింది.

నీటిఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి

- డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్

దంతాలపల్లి : ఈ వేసవికాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు చేపట్టాలని డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అన్నారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయిన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రస్తుతం గ్రామపంచాయతీల్లో ఉన్న నిధులను వినియోగించుకోవాలన్నారు. నీటి ఎద్దడి నివారణకు ఎన్ని నిధులు సరిపోతాయనే నివేదిక తయారు చేసి ఆయా జిల్లా కలెక్టర్లకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉమామల్లారెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ వివేక్రం, ఎంపీఓ అప్సర్‌పాషా, ఆర్‌ఐ నజీముద్దీన్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామచంద్రునాయక్

అంగడి(సంత) ప్రారంభం

దంతాలపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన వారంతపు అంగడి(సంత)ను శుక్రవారం ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయిన మాట్లాడుతూ మండలకేంద్రం అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నామన్నారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో 10 వతరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్లు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని 11 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టునాయక్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు నూకల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ ఒలాద్రి ఉమామల్లారెడ్డి, ఎంపీటీసీ నెమ్మది యాకయ్య, సతీష్, నాయకులు గురుపాల్‌రెడ్డి, జానిపాషా, ఎంపీడీఓ వివేక్రం కార్యదర్శి లక్ష్మికాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

- ఎమ్మెల్యే మురళీనాయక్

గూడూరు: అభిమానంతో ప్రజలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టబెట్టారని వారి కోరిక మేరకు గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని మట్టెవాడలో శుక్రవారం కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు వాసం వీరస్వామి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ అటవీ ప్రాంతం అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. గత టీఆర్ఎస్ పాలనలో ప్రజలను మభ్యపెట్టారని వ్యాఖ్యానించారు. గత కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప తెలంగాణ పాలనలో జరిగింది శూన్యం అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అదే కాకుండా మట్టెవాడ, కొంగరగిద్ద, హనుమాన్‌తండా గ్రామాలకు అభివృద్ధి కోసం చెక్‌డ్యాం నిర్మాణాలకు చర్యలు చేపడుతామన్నారు. మానుకోట మీదుగా మట్టెవాడ నుంచి గూడూరుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మహిళల కోరికను స్వాగతిస్తూ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యకర్తలు సమష్టిగా పనిచేసి ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకన్న, మధుగౌడ్, వీరస్వామి, శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేద్దాం



మరిపెడ : అబ్బాయిపాలెంలో కాన్షీరాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

మరిపెడ/మరిపెడ రూరల్/గూడూరు: బహుజనులకు రాజ్యాధికారం దక్కినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని చాటి చెప్పిన కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేద్దామని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ తేజావత్ అభినాయక్ అన్నారు. శుక్రవారం మండలంలో బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో కాన్షీరాం 90వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బాయిపాలెం, మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ముందు కాన్షీరాం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ముందుగా మరిపెడ, గుండెపుడి, బుర్హాన్‌పురం, తానంచర్ల, తాళ్లఊకల్, వెంకంపాడు, బావోజిగూడెం, నీలికుర్తి, ఆనెపురం వెంకటతండ, అబ్బాయిపాలెం తదితర గ్రామాల్లో బీఎస్పీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా లంబాడిల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్యసమన్వయ కర్త గుగులోతు రమేష్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. దేశంలోని బహుజన హక్కుల సాధనపై రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన రాజకీయ దురంధరుడు కాన్షీరా అన్నారు. బహుజన రాజ్యాధికార పితామహుడు కాన్షీరాం అని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ దార ప్రసాద్‌రావు అన్నారు. గూడూరు మండలంలోని మర్రిమిట్టలో శుక్రవారం కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు, నాయకులు గుగులోతు భానునాయక్, కొప్పుల అనూష, పాల్గొన్నారు.

తొర్రూరు: కాన్షీరాం ఆశయ సాధనకు అంకితమవ్వాలని బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఈదునూరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో బీఎస్‌పీ ఆధ్వర్యంలో కాన్షీరాం 90వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రహీం, నాయకులు ఐలయ్య, శ్రీకాంత్, యాకూబ్, సాయికుమార్‌లు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు విద్యలు నేర్చుకోవాలి



మహబూబాబాద్ అర్బన్: బాలికలు, మహిళలు ఆత్మరక్షణకు విద్యలు నేర్చుకోవాలని షీ టీమ్ ఎస్సై సునంద అన్నారు. ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 2016 డిసెంబర్ 22 నుంచి జిల్లాలో షీ టీమ్ ప్రారంభమైందన్నారు. బాలికలు వివిధ గ్రామాల నుంచి పాఠశాల, కళాశాలలకు వస్తుంటారని, ఎవరిని గుడ్డిగా నమ్మొద్దన్నారు. తమ వ్యక్తిగత ఫొటోలను సోషల్ మీడియాలో గానీ, ఇతరులకు గానీ షేర్ చేయద్దన్నారు. ఎవరికి భయపడుండా షీటీమ్‌ను ధైర్యంగా సంప్రదించాలని, 100, 1930, 8712656935, 7901142009 ఫోన్, వాట్సాప్ చేయాలన్నారు. కార్యక్రమంలో షీటీమ్ ఏఎస్సై ఆనందం, కళాశాల ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

‘పది’లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మరిపెడ రూరల్: విద్యార్థులు కష్టపడి చదవి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల వాసవి క్లబ్ అధ్యక్షుడు గర్రెపల్లి వెంకన్న అన్నారు. వీరారం జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పరీక్షల సామగ్రిని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి ఉల్లి విజయ్ కుమార్, కోశాధికారి వంగవీటి కిరణ్, పూర్వ అధ్యక్షులు శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ వంగవీటి భద్రయ్య, పాల్గొన్నారు.

వాసవి సేవలు అభినందనీయం

తొర్రూరు: వాసవిక్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని కేజీబీవీ ప్రత్యేకాధికారి బి.శైలజ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. శైలజ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో సౌకర్యాల కల్పనకు వాసవీక్లబ్, ఇతర సంస్థలు చేయూత అందించడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు దారం గాయత్రి, కార్యదర్శి రాము, ప్రతినిధులు జగదీష్, లత, నిఖిల్, అఖిల్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలవాలి

మహబూబాబాద్ రూరల్ : విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలవాలని మానుకోట ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జేరిపోతుల వెంకన్న అన్నారు. మండలంలోని ముడుపుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడి విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జిలుకర శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కేసముద్రం: మండలంలోని వెంకటగిరికి చెందిన మాదారపు వీరేశ్వర్‌రావు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు, మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు, మాజీ సర్పంచ్ మాదారపు సత్యనారాయణరావు,రవికుమార్, జెడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

మరిపెడ రూరల్: మండలంలోని బావోజిగూడెం బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీరా రెడ్డి తండ్రి పట్నంనాయక్ (65) అనార్యోగంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అజ్మీరారెడ్డిని పరామర్శించి ఓదార్చారు. మృత కుటుంబానికి అండగా ఉంటామని వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ రాంపెల్లి రవి,పట్టాబి, మహిపాల్‌రెడ్డి ఉన్నారు.



కేసముద్రం : బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి

కుష్ఠురహిత మండలంగా తీర్చిదిద్దాలి

కురవి: కుష్ఠురహిత మండలంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ మదుపాక ఎల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చర్మవ్యాధుల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 24 వరకు చర్మవ్యాధుల సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. పది రోజులపాటు ప్రతీరోజు ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరగాలన్నారు. సర్వేను అప్రమత్తంగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నసీమా, కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాధిపై ఇంటింటా సర్వే

దంతాలపల్లి : కుష్ఠువ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించినట్లెతై అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చని డిప్యూటీ పారా మెడికల్ అధికారి వనాకర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం క్షేత్రస్థాయిలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిన మాట్లాడుతూ 2027 సంవత్సరం వరకు కుష్ఠురహిత సమాజాన్ని నిర్మించేందకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ విజయకుమార్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చర్మవ్యాధులపై సర్వే చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

డీఎంహెచ్‌ఓను కలిసిన ఉద్యోగులు

నెహ్రూసెంటర్ : మహబూబాబాద్ జిల్లా నూతన డీఎంహెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి.కళావతిభాయిని జిల్లా ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఒబిలిశెట్టి రామకృష్ణ, కొప్పు ప్రసాద్, రవీందర్, మహేందర్‌రెడ్డి, రాజు, షైముద్దీన్ పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్ల యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా కన్వీనర్ పుచ్చకాయల రజిని, కో కన్వీనర్ వంగూరి రేణుక అన్నారు. డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో నూతన డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.కళావతిభాయికి బొకే అందించి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు.

సంక్షిప్త సమాచారం

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

కురవి: విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మాజీ జెడ్పీటీసీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, ఆలయ ధర్మకర్త బాలగాని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో టెన్త్ విద్యార్థులకు విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ పంపించిన పరీక్ష సామగ్రిని ఆయన అందజేశారు.

జీఓ నంబర్–3ని పునరుద్ధరించాలి

గార్ల: జీఓ నంబర్3ని పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించాలని ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు జి.అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

దాడులతో సమస్యలు పరిష్కారం కావు

నెహ్రూసెంటర్ : భౌతిక దాడులతో సమస్యలు పరిష్కారం కావని తెలంగాణ విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుండోజు శ్రీనివాస్ అన్నారు. భూవివాదంలో ముఖేష్‌పై దాడిని ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మహబూబాబాద్ రూరల్ : తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ అన్నారు. మండలంలోని కొమ్ముగూడెం తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.

ఆడబిడ్డను ఆదరించండి

దంతాలపల్లి : త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ప్రస్తుత ఎంపీ డోర్నకల్ ఆడబిడ్డ అయిన మాలోతు కవితను ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలకేంద్రంలో నాగిని ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం నిర్వహించిన పార్టీ ఎన్నికల సన్నాహక ముఖ్య కార్యాకర్తల సమావేశంలో ఆయిన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యాకర్తలు ప్రతి గడప, గడప తిరిగి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ చేసిన అభివృద్ధి గురించి వివరించాలన్నారు.

పాఠశాల కమిటీలను సమీక్షించాలి

మహబూబాబాద్ అర్బన్: ఒక్కరినే నాలుగు పాఠశాలలకు, చైర్మన్లుగా చేయడమేంటి, బడి ఆవాస ప్రాంతానికి చెందని వారిని చైర్మన్లుగా చేయడం అసంబద్ధమని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సమీక్షించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చుంచు శ్రీశైలం, పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చుంచు శ్రీశైలం, పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ నిబంధనలతో బడికి ఎంత మాత్రం సంబంధంలేని వారిని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లుగా ఎలా నియమించారన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమం

మరిపెడ రూరల్: కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమం సాధ్యమని పార్టీ మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మూలమర్రితండ జీపీ పరిధిలోని వాంకుడోతు తండ, డీఎస్ఆర్ జెండాల్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని బొత్తలతండాలో ఉపాధి హా మీ నిధులతో సీసీ రోడ్లు మంజూర య్యాయన్నారు.

సమాజసేవకు పాటుపడాలి

కేసముద్రం: ప్రతి ఒక్కరు తమ వంతుగా సమాజసేవకు పాటుపడాలని తహసీల్దార్ దామోదర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కల్వల జెడ్పీ జెడ్పిహైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు, సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సీల్స్ ఉచితంగా అందజేశారు.

బీజేపీ మండల కమిటీల నియామకం

మహబూబాబాద్ అర్బన్: బీజేపీ మానుకోట జిల్లా 15 మండలాల కమిటీలను నియమించిన్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. బయ్యారం మండల అధ్యక్షుడిగా రసాల నరేష్‌యాదవ్, గార్ల జంపాల శ్రీను, మహబూబాబాద్ రూరల్ మారగాని రాజు, నెల్లికుదురు వద్ది భవనిప్రసాద్, గూడూరు గుడిబోయిన మల్లేష్‌ను నియమించినట్లు తెలిపారు. డోర్నకల్ మండల అధ్యక్షుడిగా బానోత్ గణేష్, కురవి శ్రీరామోజు నాగరాజు, మరిపెడ రూరల్ ఆకుల హరికృష్ణ, చిన్నగూడురు గుగులోత్ లక్ష్మణ్, సీరోలు జోగి దిలీప్, నర్సింహులపేట చిలివేరు కరుణాకర్, దంతాలపల్లి గుండగాని భరత్, తొర్రూర్ అర్బన్ అలిశేరు రవి బాబు, తొర్రూర్ రూరల్ పులేందర్, పెద్దవంగర మండల అధ్యక్షుడిగా శ్యామ్‌లను నియమించామన్నారు.

ఆరోగ్య సిబ్బందికి అవగాహన

కురవి: చిన్న పిల్లల్లో పుట్టుకతో వచ్చే రుగ్మతలను గుర్తించడానికి వైద్య సిబ్బందికి శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ విరాజిత మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆశాలు, అంగన్‌వాడీలు పుట్టుకతో వచ్చే రుగ్మతలను గుర్తించే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు.

యాదవులు హక్కుల కోసం పోరాడాలి

కురవి: యాదవులు హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో యాదవ మహాసభ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా జంగిలి హరిప్రసాద్‌ను, జిల్లా సహాయ కార్యదర్శిగా పడాల మల్లయ్య యాదవ్‌ను ఎన్నుకున్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు అనేక రకాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీ జీవీబీ బ్యాంక్ నోడల్ అధికారి ఎస్. శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండలంలోని నాంచారిమడూరు ఏపీజీవీబీ బ్యాంకులో రుణాలపై మహిళలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంక్ లీంకేజీ రుణాలు, వ్యవసాయ రుణాలతో పాటు అనేక రకాల మినీపరిశ్రమల స్థాపనకు రు ణాలు అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం రూ.20 లక్షల ప్రమాద బీమా చెక్కులను అందించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపక్వాడ్

చిన్నగూడూరు: మండలంలోని కూతల తండా అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కవిత హాజరై తండాకు చెందిన గర్భిణీ జి. మంజులకు సీమంతం జరిపించారు.

సుధాకర్‌రావు గొప్ప నాయకుడు

పెద్దవంగర: రాజకీయాల్లో అజాత శత్రువుగా పేరొందిన డాక్టర్ సుధాకర్‌రావు గొప్ప నాయకుడని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావు మృతి చెందగా శుక్రవారం మండలంలోని వడ్డెకొత్తపల్లిలో మంత్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భార్య విజయలక్ష్మీ, కుమారుడు వెంకట అనంతరావు, కూతురు కార్తీకను పరామర్శించారు.

ఘనంగా త్రిశూల స్నానం

కురవి: స్థానిక భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కురవి పెద్ద చెరువులో త్రిశూలస్నానం నిర్వహించారు. స్థానిక శివాలయం వద్ద తెల్లవారుజామున అర్చకులు తాటికొండ పుణ్యమూర్తి, అఖిలాష్‌లు శాస్త్రోక్తంగా పూజలు చేసి దొంగదోపు కార్యక్రమం నిర్వహించారు. వైభవోపేతంగా వసంతోత్సవం నిర్వహించారు.

అమ్మాయిలపై లింగ వివక్ష తగదు

గార్ల: నేటి సమాజంలో తల్లిదండ్రులు ఆడిపిల్లలపై లింగ వివక్షత చూపకూడదని, అబ్బాయిలతో సమానంగా చూడాలని జిల్లా మహిళా సాధికారిత కేంద్ర జెండరల్ స్పెషలిస్ట్ నల్లమాస అరుణ అన్నారు. శుక్రవారం సీతంపేట హై స్కూల్లో బేటి బచావో, బేటి పడావోపై ఆమె పిల్ల లకు అవగాహన కల్పించారు.

అప్రమత్తతతోనే మోసాలకు అడ్డుకట్ట

తొర్రూరు : వినియోగదారుల అప్రమత్తతతోనే వస్తు సేవల్లో మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని మహబూబాబాద్ డీసీపీసీ అధ్యక్షుడు వింజమూరి సుధాకర్ తెలిపారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లినప్పుడు డీసీపీసీలను ఆశ్రయించి సంబంధిత సంస్థ నుంచి పరిహారం పొందవచ్చన్నారు. ప్రస్తుతం ఆహార కల్తీ, నకిలీ వస్తువులు, తూకాల్లో మోసాలు, సేవల్లో లోపాలు అధికమయ్యాయన్నారు. ఏ వస్తువులు కొన్నా రశీదులు తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బొలగాని రాములు, వైస్ ప్రిన్సిపాల్ బానోతు రెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల : మా సంస్థ ద్వారా అందించే వ్యాపార పరికరాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలని చేతన ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు వెనిగళ్ల వెంకటేశ్వరరావు అన్నారు.ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద చిరు వ్యాపారులకు శుక్రవారం గార్లలో తోపుడుబండ్లు, కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సంస్థ ద్వారా గత 5 ఏళ్ల నుంచి తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో ఎంతో మంది నిరుపేదలను ఆదుకున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి ప్రసాద్, వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాసరావు, ఎంపీటీసీ రమేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఎస్సై ఎన్ జీనత్‌కుమార్, తహసీల్దార్ కె రవీందర్, ఆర్‌ఐ స్వప్న పాల్గొన్నారు.



తోపుడుబండ్లను అందజేస్తున్న వెంకటేశ్వరరావు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

- ఖాళీ బిందెలతో మహిళల ర్యాలీ, ధర్నా

మహబూబాబాద్: మున్సిపాలిటి పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న డిమాండ్ చేశారు. సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పలు కాలనీలకు చెందిన మహిళలు ఖాళీ బిందెలతో స్థానిక ఆఫీసర్ క్లబ్ నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మానుకోట శివారులో పలు కాలనీలు ఏర్పాటై 10 ఏళ్లు దాటినా ఆయా కాలనీలలో రోడ్లు లు , డ్రెయినేజీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీల్లో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పా టు చేయాలన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.అనంతరం కమిషనర్ నోముల రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. కా ర్యక్రమంలో లింగన్న, లక్ష్మయ్య, బాబన్న, పాపయ్య, కోటేష్, యాకన్న, కృష్ణ , కవిత, కళ్యాణి, కల్పన , ఉమా, లచ్చమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న మహిళలు

గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

డోర్నకల్: మండలంలోని చిలుకోడ గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయంలో ప్రతిష్ఠ వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. యాదవ కులానికి చెందిన పలువురు ఊరేగింపుగా ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శనివారం గంగమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.